- జ్ఞానవాపిలో ప్రార్థనలపై నేడు హైకోర్టు తీర్పు
- నన్ను చంపేందుకు ఫడ్నవీస్ కుట్ర: జరాంగే
- దేశంలోనే పొడవైన తీగల వంతెన ప్రారంభం
- ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- ప్రైమరీ డెంగ్యూ సెకండరీకంటే చాలా డేంజర్!

..లోపలి పేజీల్లో

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




మసాలాలతో క్యాన్సర్‌కు చికిత్స

పేటెంట్ దక్కించుకొన్న మద్రాస్ ఐఐటీ

› 7


సోమవారం MONDAY 26.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 242 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

సోమవారం, సూర్యోదయం: 6-37, సూర్యాస్తమయం: 6-21. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 11-16 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి రాత్రి 11-16 వరకు. వర్జ్యం: ఉదయం 9-33 నుంచి ఉదయం 11-21 వరకు. రాహుకాలం: ఉదయం 8-05 నుంచి ఉదయం 9-33 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-52 నుంచి పగలు 1-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి పగలు 3-59 వరకు. అమృతకాలం: రాత్రి 8-22 నుంచి రాత్రి 10-11 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# రేవంత్ రాజ్యం.. పోలీసు లాఠిన్యం..

## జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ

- ప్రతిపక్షాలపై పోలీసుల రోకలిబండలు
- 12 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడులు
- బెయిలబుల్ సెక్షన్లపై రాత్రిపూట జైలుకు
- టాస్క్‌ఫోర్స్ ఆఫీసులో బట్టలిప్పి కొట్టిన వైనం
- హనుమకొండ అగ్రంపహాడ్ జాతర ఘటనపై కానిస్టేబుల్ ఫిర్యాదుతో పోలీసుల ఓవరాక్షన్
- జై తెలంగాణ పదాన్ని నిషేధించారా?: బాధితులు
- ఆత్మకూరు ఘటనపై భగ్గుమన్న బీఆర్‌ఎస్ పార్టీ
- పోలీసులపై చర్యలు తీసుకోవాల్సిందే: కడియం

వరంగల్, పరకాల ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రేవంత్ రాజ్యంలో 'జై తెలంగాణ' అని నినదించడమే పాపమై పోయింది. 'జై తెలంగాణ' అని నినదించినందుకు బీఆర్‌ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ జాతరలో జరిగిన చిన్న విషయాన్ని పట్టుకొని 12 మందిని స్టేషన్‌కు పిలిచి ఇష్టం వచ్చినట్టు కొట్టారు. రాత్రికిరాత్రే అక్రమంగా తీసుకెళ్లి పోలీసు జులుం చూపించడం, బాధితులు తీవ్రంగా గాయపడటం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆత్మకూరు మండలంలో ఆదివారం చోటుచేసుకున్న ఘటనలో పోలీసుల ఓవర్ యాక్షన్‌పై ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామం మినీ మేడారం జాతరలో › 2వ పేజీలో



పరకాల నియోజకవర్గం ఆత్మకూరు పోలీసులు తీవ్రంగా కొట్టగా తన తుంటిపై అయిన తీవ్ర గాయాలను విలేకరుల సమావేశంలో చూపిస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు


## కాళ్లు మొక్కినా కనికరించలే..

- భార్య ఎదుటే ఎస్సైని కొట్టి వేధించిన ఎస్పీ
- మరోచోటా ఫారెస్ట్ ఆఫీసర్‌పైనా ఇలాగే జులుం
- ఆదిలాబాద్ ఎస్పీ గౌస్‌ఆలం తీరు వివాదాస్పదం
- దాడిని ఖండించిన వరంగల్ పోలీసుల సంఘం
- శాఖాపరమైన చర్యలుంటాయా? లేదా అని చర్చ
- మేడారం ఘటనలపై సర్వత్రా విమర్శల వర్షం



*తల్లుల మొక్కు కోసం మేడారం వచ్చా. నా భర్త అక్కడే డ్యూటీ చేస్తూ నన్ను క్యూలైన్‌లో పంపేందుకు ప్రయత్నిస్తుండగా పోలీస్ అధికారి గౌస్ ఆలం సరాసరి వచ్చి నా కండ్ల ముందే నా భర్తను గల్లా పట్టుకొని ఒక క్రిమినల్‌ను ఈడ్చుకుంటూ వెళ్లినట్టు తీసుకెళ్లి నేలపై కూర్చోబెట్టి పనిష్మెంట్ ఇచ్చారు. నేను వెళ్లి నా భర్తను వదిలేయండంటూ కాళ్లపై పడి భిక్షగత్తె లెక్క వేడుకున్నా.. అయినా ఆ కఠిన హృదయం కరగలేదు. ఇలాంటి అవమానం ఏ ఒక్కరికీ జరగొద్దు.. అంటూ ఏఆర్ ఎస్సై భార్య కన్నీటిపర్యంతమైంది. ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం కాఠిన్యంపై ఆమె ఆవేదన సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.* › 10

# పాతాళానికి గంగమ్మ!




మెదక్ జిల్లాలోని ఓ పొలంలో నీళ్ల కోసం బోరు వేస్తున్న దృశ్యం

## వేగంగా పడిపోతున్న భూగర్భ జలాలు

### 45లక్షల ఎకరాల్లో సాగు చేతికొచ్చేది అనుమానమే

- భూగర్భ జలమట్టం 6.8 నుంచి 7.72మీ.కు
- మరింత భయంకరంగా కృష్ణా బేసిన్ పరిస్థితి
- ఆశించిన స్థాయిలోలేని ప్రాజెక్టుల నీటివిడుదల
- గతంలోలాగా చెరువులను నింపని సర్కారు
- మున్ముందు మరింత దారుణ పరిస్థితులు

కాంగ్రెస్ తెచ్చిన కరువు

వేసవికి ముందే భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి. ప్రాజెక్టుల నుంచి నీళ్లు వదలక, కాల్వలు, చెక్ డ్యాములు నింపక ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండడంతో లక్షలాది ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకమైంది. కాల్వలు పారకపోవడంతో బోర్ల వినియోగం ఎక్కువైంది. ఫలితంగా భూగర్భ జలాలు క్రమంగా బోర్లకు అందనంత లోతుకు పడిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మున్ముందు పరిస్థితి ఏంటో తెలియక రైతన్నల్లో గుబులు మొదలైంది. › 8

*రాష్ట్రవ్యాప్తంగా గత నెల 6.8 మీటర్లు ఉన్న భూగర్భ జలమట్టం.. ప్రస్తుతం 7.72 మీటర్లకు పడిపోయింది. కృష్ణా బేసిన్‌లో భూగర్భ జలాల పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. సాగర్, శ్రీశైలంతోపాటు పలు ప్రాజెక్టులు డెడ్‌స్టోరేజీకి చేరుకోవడంతో యాసంగిలో సాగు వద్దని అధికారులే సూచించడం అన్నదాతలను కలవరానికి గురిచేస్తున్నది.*



నల్లగొండ మండలం వెలుగుపల్లిలో నీళ్లు లేక నెర్రెలు బారిన పొలాన్ని చూపుతున్న రైతు



నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ప్రాజెక్టులు అప్పగించకుంటే.. లేఖ ఎందుకు?

- కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై రేవంత్ అబద్ధాలు
- ప్రాజెక్టులు ప్రభుత్వం వద్దే ఉంటే లేఖతో ఏం పని?
- 4 వేల రూపాయల నిరుద్యోగ భృతి హామీ ఏమైంది?
- తెలంగాణ యువతకు సీఎం సమాధానం చెప్పాలి
- బాధతో చెప్తున్నా.. రేవంత్ దగుల్బాజీ ముఖ్యమంత్రి
- బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): 'కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించిండ్రు. నల్లగొండలో కేసీఆర్ ఆధ్వర్యంలో సభ పెడితే అసెంబ్లీలో అదేం లేదని బుకాయించినవ్. మరి ఎండాకాలం వస్తుందని, శ్రీశైలంలో తాగునీటి కోసం నీళ్లు కావాలంటూ కేఆర్‌ఎంబీకి ఉత్తరం రాయాలని సీఎస్‌కు, ఇరిగేషన్ అధికారులకు ఎందుకు లేఖ రాశావ్?' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యువతకు రూ.4 వేల నిరుద్యోగ భృతి హామీ పైనా ప్రియాంక సభలో రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఆదివారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం › 2వ పేజీలో

### టెస్ట్ జోన్ ఎంపికను మార్చలేం


నేటి నుంచి ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ

› 10

### బడి సంచి బరువు 30% తగ్గింపు

- 90 నుంచి 70 జీఎస్‌ఎంకు పేపర్ మందం కుదింపు
- వచ్చే విద్యాసంవత్సరానికి 1.90 కోట్ల ఉచిత పుస్తకాలు
- ఏప్రిల్ చివరికల్లా జిల్లాలకు చేర్చేలా ప్రణాళికలు

› 10






సమయానికి బస్సులు రాకపోవడంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ బస్‌స్టాప్‌లో పెద్ద సంఖ్యలో వేచి చూస్తున్న ప్రయాణికులు

## అపాయింటెడ్ డే ఎప్పుడు?

### ప్రభుత్వం ఏర్పడి రెండున్నర నెలలైనా ఆర్టీసీని పట్టించుకోరా!

- ఉచిత బస్సు సర్వీసుతో డ్రైవర్లు, కండక్టర్లపై తీవ్ర భారం
- వారి శ్రమను గుర్తించి అయినా అపాయింటెడ్ డే ఇవ్వండి
- కార్మికులకు ప్రభుత్వ ఖజానా నుంచే జీతాలు చెల్లించండి
- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ అపాయింటెడ్ డేను వెంటనే ప్రకటించాలని సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అపాయింటెడ్ డే ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండున్నర నెలలైనా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ శాసనసభలో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే బిల్లు › 2వ పేజీలో



*బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించిన నాడే, ఆర్టీసీ విలీనానికి సంబంధించిన జీవో విడుదల చేస్తారని కార్మికులు, ఉద్యోగులు ఆశించారు. కానీ విలీనానికి సంబంధించి ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉచిత బస్సు స్కీంతో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు.. ముఖ్యంగా మహిళా కండక్టర్లపై పనిభారం చాలా పెరిగింది. వారి అదనపు శ్రమను దృష్టిలో పెట్టుకొని అయినా వెంటనే 'అపాయింటెడ్ డే'ని ప్రకటించి, విలీన జీవో విడుదల చేయాలి.* -హరీశ్‌రావు



› 2

### మీడియా అకాడమీ చైర్మన్‌గా కే శ్రీనివాస్‌రెడ్డి

- రెండేండ్లపాటు పదవీకాలం
- రాష్ట్ర సర్కారు ఉత్తర్వులు జారీ
- జర్నలిస్టు సంఘాల హర్షం



### రెట్టింపైన ఇంటి ఖర్చు

- దశాబ్దంలో 2.5 రెట్లు పెరిగిన నెలవారీ కుటుంబ వ్యయం
- ఆహారం కంటే దుస్తులు, వినోదంపైనే ఎక్కువ ఖర్చు
- ఎన్‌ఎస్‌ఎస్‌వో సర్వేలో వెల్లడి

› 7

## బదిలీ.. బదిలీ!

### కిష్కింధకాండలా ఉద్యోగ బదిలీలు

- రోజుల వ్యవధిలో ఒక్కరికే రెండుమూడు ఆర్డర్లు
- ఇష్టారాజ్యంగా ట్రాన్స్‌ఫర్లు, డిప్యుటేషన్లు
- సందట్లో సడేమియాగా జోరుగా వసూళ్ల దందా
- దాదాపు అన్ని శాఖల్లోనూ ఇదే పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల బదిలీల విషయంలో తీవ్ర గందరగోళం నెలకొన్నది. కొత్త ప్రభుత్వం ఏర్పడగానే తమకు అనుకూలురైన అధికారులు, ఉద్యోగులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు చేపట్టిన బదిలీలు కిష్కింధకాండను తలపిస్తున్నాయి. కొందరిని రోజుల వ్యవధిలోనే రెండుమూడు చోట్లకు బదిలీ చేయటం.. కొందరినైతే బదిలీ అయిన చోట చేరకముందే మరోచోటికి తరిమేయటం వంటి ఘటనలు పాలనా యంత్రాంగంలో నెలకొన్న గందరగోళానికి అద్దంపడుతున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడగానే › 10వ పేజీలో

## ధాన్యం దొంగలెవరు?

### వనపర్తిలో మరో 502 బస్తాల గుర్తింపు

- మరో రెండు బొలేరోల స్వాధీనం
- గోదాంలో మిగిలిన ధాన్యం బస్తాల లెక్కింపు
- 28,400 బస్తాల లెక్కతేలలేదన్న వ్యాపారి
- 13,900 బస్తాలు తగ్గాయంటున్న పోలీసులు
- 'నమస్తే' కథనంతో చలనం

› 9

